జీవ శాస్త్రజ్ఞులు

1. మైక్రోస్కోపును కనిపెట్టి జీవశాస్త్రంలో అనేక పరిశీలనలు జరిపిన శాస్త్రవేత్త ?

జ. ఆంథోనివాన్ ల్యూవెన్ హుక్ (1632-1723)

2. ల్యూవెన్ హుక్ ఏ దేశానికి చెందిన శాస్త్రవేత్త?

జ. డచ్

3. ల్యూవెన్ హుక్ కనిపెట్టిన మైక్రోస్కోపులోని కటకాల సంఖ్య?

జ. ఒకటి

4. ల్యూవెన్ హుక్ కనిపెట్టిన మైక్రోస్కోపు, పదార్థాలను ఎన్ని రెట్లు ఎక్కువ చేసి చూపుతుంది?

జ. 200-400 రెట్లు

5. ల్యూవెన్ హుక్ తన జీవితకాలంలో ఎన్ని రకాల మైక్రోస్కోపులను తయారుచేశాడు?

జ. 200 వరకు

6. బాక్టీరియాలను గురించి వర్ణించిన ప్రథమ శాస్త్రవేత్త ?

జ. ల్యూవెన్ హుక్

7. మైక్రోస్కోపు వాడకాన్ని నిర్దేశించిన మొట్టమొదటి శాస్త్రజ్ఞుడు ఎవరు?

జ. ల్యూవెన్ హుక్

8. జలాలు, రక్తం, దంతాల పాచి, పేగుల్లోని ద్రవాలు, మల విసర్జితంలో ఉండే సూక్ష్మజీవులను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?

జ. ల్యూవెన్ హుక్

9. 1653లో మొదటిసారిగా కంటికి కన్పించని ప్రోటోజోవ వర్గ జీవులను కనుగొన్న శాస్త్రవేత్త?

జ. ల్యూవెన్ హుక్

10. జంతువుల హృదయం, రక్త ప్రసరణ వ్యవస్థల మీద పరిశోధనలు జరిపిన శాస్త్రజ్ఞుడు?
జ. విలియం హార్వే

11. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ పద్ధతిని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టినదెవరు?
జ. విలియం హార్వే

12. జీవశాస్త్ర స్థాయిని వర్ణనాత్మక అధ్యయనం నుంచి ప్రయోగ పఠనా స్థాయికి చేర్చిన శాస్త్రవేత్త?
జ. విలియం హార్వే

13. గుండె నుంచి రక్తం ధమనుల్లోకి, తిరిగి సిరల ద్వారా గుండెకు చేరుతుందని నిరూపించిందెవరు?
జ. విలియం హార్వే

14. విలియం హార్వే ఏ దేశానికి చెందినవాడు?
జ. బ్రిటిష్ వైద్యుడు

15. లూయీ పాశ్చర్ ఏ దేశ శాస్త్రవేత్త?
జ. ఫ్రెంచి రసాయన వేత్త

16. మైక్రో బయాలజీలో విశిష్టమైన సేవలు చేసిన ఫ్రెంచి రసాయనవేత్త ఎవరు?
జ. లూయీ పాశ్చర్, 1822–1895

17. ద్రాక్ష సారాయి చెడిపోవడానికి సూక్ష్మజీవులు కారణమని పేర్కొన్న శాస్త్రవేత్త ఎవరు?
జ. లూయీ పాశ్చర్

18. వేడి చేయడం వల్ల బాక్టీరియం నశించి, సారాయి చెడిపోదు అని నిరూపించిన శాస్త్రవేత్త?
జ. లూయీ పాశ్చర్

19. పాలు మొదలైన పదార్థాలు చెడిపోకుండా నిల్వ ఉండటానికి లూయీపాశ్చర్ కనుగొన్న పద్ధతి ?
జ. పాశ్చరైజేషన్

20. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుక్కొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కనిపెట్టిన శాస్త్రవేత్త ఎవరు?

జ. లూయీ పాశ్చర్

21. గొర్రెలకు సోకే ఆంథ్రాక్స్ వ్యాధికి టీకాను కనుగొన్నదెవరు?

జ. లూయీ పాశ్చర్

22. రేబిస్ వ్యాధి నయం చేయడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం?

జ. పాశ్చర్ చికిత్సా విధానం

23. మలేరియా వ్యాధి గురించి తెలియజేసిన శాస్త్రవేత్త?

జ. సర్ రోనాల్డ్ రాస్

24. మలేరియా వ్యాధి పరిశోధనలకు రోనాల్డ్ రాస్‌కు ఏ సంవత్సరంలో నోబెల్ బహుమతి లభించింది?

జ. 1902

25. దోమలు మలేరియాను వ్యాప్తి చేస్తాయని కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?

జ. సర్ రోనాల్డ్ రాస్

26. సర్ రోనాల్డ్ రాస్ మలేరియా మీద పరిశోధనలు ఎక్కడ చేశారు?

జ. హైదరాబాద్

27. వాట్సన్ ఏ దేశస్థుడు?

జ. అమెరికా

28. ఎఫ్.హెచ్.సి. క్రిక్ ఏ దేశస్థుడు?

జ. ఇంగ్లాండు

29. డీఎన్ఏ నిర్మాణం మీద పరిశోధనలు జరిపిన శాస్త్రవేత్తలు?

జ. వాట్సన్, క్రిక్

30. డీఎన్ఏ ఏ నిర్మాణాన్ని కలిగి ఉంటుంది?

జ. ద్వికుండలీకారం

31. తల్లిదండ్రుల నుంచి వారి సంతానానికి జన్యు పదార్థం దేని ద్వారా సంక్రమిస్తుంది.?

జ. డీఎన్ఏ

32. శరీర నిర్మాణం, క్రియలకు కర్త?

జ. డీఎన్ఏ

33. శరీరంలో కణం విధిని నిర్ణయించేది?

జ. డీఎన్ఏ

34. ప్రోటీన్లను సంశ్లేషణ చేయడానికి కావల్సిన సమాచారం దేనిలో ఉంది?

జ. డీఎన్ఏలో

35. డీఎన్ఏ ఓ ద్వికుండలి నిర్మాణమని ప్రతిపాదించిందెవరు?

జ. వాట్సన్, క్రిక్

36. వాట్సన్, క్రిక్‌లు విల్‌కిన్‌సన్ అనే శాస్త్రజ్ఞునితో పాటు నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం?

జ. 1962

37. డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఎక్కడ జన్మించారు?

జ. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో

38. అద్భుత ఔషధ సృష్టికి మంత్రగాడు అని ఎవర్ని అంటారు?

జ. డా. ఎల్లాప్రగడ సుబ్బారావు

39. టెట్రాసైక్లిన్ ఏ వ్యాధి నివారణకు వాడతారు?

జ. ప్లేగు

40. ప్రపంచానికి సుబ్బారావు ఇచ్చిన బహుమానం అని కీర్తించిన ఔషధం ?

జ. టెట్రాసైక్లిన్

41. సుబ్బారావు శత జన్మదినోత్సవం జరుపుకున్న సంవత్సరం?

జ. 1995

42. "Wizard of the wonder Drug" అని ఎవరికి పేరు?

జ. డా. ఎల్లాప్రగడ సుబ్బారావు

43. ఏ విశ్వవిద్యాలయంలోను విద్యను అభ్యసించని ఆర్నిథాలజిస్ట్ ?

జ. సలీం అలీ

44. పక్షుల జీవన విధానంపై పరిశోధన జరిపిన శాస్త్రవేత్త ?

జ. డా. సలీం అలీ

45. పక్షులు వాటి జీవన విధానానికి సంబంధించిన శాస్త్రం?

జ. ఆర్నిథాలజీ

46. ప్రముఖ Indian Ornithologist ?

జ. సలీం అలీ

47. వన్యమృగ సంరక్షణార్థం ఇచ్చే బహుమానం?

జ. పాల్‌గెట్టి బహుమానం

48. పాల్‌గెట్టి బహుమానం పొందిన Indian Ornithologist ?

జ. సలీం అలీ

49. హరిత విప్లవ పితామహుడు ?

జ. మానకొంబు సాంబశివన్ స్వామినాథన్

50. మన దేశానికి చెందిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ?

జ. ఎం.ఎస్. స్వామినాథన్

51. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెటిందెవరు?

జ. ఎం.ఎస్. స్వామినాథన్

52. Indian Council of Agricultural Research కు డైరక్టర్ జనరల్‌గా పనిచేసిందెవరు?

జ. ఎం.ఎస్, స్వామినాథన్

53. ఎం.ఎస్. స్వామినాథన్, డైరక్టర్‌గా పనిచేసిన ఇంటర్నేషనల్ సంస్థ ?

జ. ఇంటర్నేషనల్ రైస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఫిలిప్పైన్స్

54. జన్యు స్మృతిని వెలుగులోకి తెచ్చిన శాస్త్రవేత్త ?

జ. హర గోబింద్ ఖోరానా

55. జన్యువును కృత్రిమంగా లాబొరేటరీలో సంశ్లేషణ చేసిన వ్యక్తి?

జ. హర గోబింద్ ఖొరానా

56. హెచ్.జి. ఖొరానాకు నోబెల్ బహుమతి లభించిన సంవత్సరం?

జ. 1968

57. ప్రముఖ Paleo Botanist ?

జ. బీర్బల్ సహాని

58. పురావృక్ష శాస్త్రానికి అనేక సేవలు చేసిన శాస్త్రవేత్త ?

జ. బీర్బల్ సహాని

59. ఖండాలు ఒకదానికొకటి దూరంగా జరుగుతున్నాయని తెల్పే సిద్ధాంతం?

జ. ఖండాల కదలిక సిద్ధాంతం

60. ఖండాల కదలిక సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్త ?

జ. బీర్బల్ సహాని

61. సంకరజాతి చెరకును ఉత్పత్తి చేసిందెవరు?

జ. సర్. టి.ఎస్. వెంకట్రామన్

62. వృక్షాల ఆధునిక పిండోత్పత్తి శాస్త్ర పితామహుడు ?

జ. పంచానన్ మహేశ్వరి

63. 'పరిస్థానిక ఫలదీకరణం' అనే పద్ధతిని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్త ?

జ. పంచానన్ మహేశ్వరి

64. సహజంగా సంకరణం చేయని మొక్కలను సంకరణం చేయించి కొత్త రకాల మొక్కలను ఉత్పత్తి చేసే పద్ధతి?

జ. పరిస్థానిక ఫలదీకరణం

65. అణుజీవ శాస్త్రానికి పునాదులు వేసిందెవరు?

జ. వాట్సన్, క్రిక్

66. గుండెకు రక్తం అందే విధానాన్ని కనుక్కొన్న శాస్త్రవేత్త?

జ. మార్సిల్లో మాల్పిజి

67. గుండె పని చేయడానికి రక్తప్రసరణ ముఖ్యమని ప్రయోగ పూర్వకంగా తెలియజేసిన శాస్త్రవేత్త?

జ. విలియం హార్వే

68. మొక్కలపై పరిశోధన జరిపి వాటికి ప్రాణం ఉంటుందని తెల్పిన శాస్త్రవేత్త ?

జ. జగదీశ్ చంద్రబోస్

69. మొక్కల పెరుగుదలను గుర్తించడానికి ఉపయోగించే పరికరం?

జ. క్రెస్కోగ్రాఫ్

70. జీవ పరిణామ సిద్ధాంతం ప్రవేశపెట్టిందెవరు?

జ. ఛార్లెస్ డార్విన్

71. అనువంశిక సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిందెవరు?

జ. గ్రెగర్ మెండల్

72. పెన్సిలిన్ కనుగొన్న శాస్త్రవేత్త?

జ. అలెగ్జాండర్ ఫ్లెమింగ్

73. థాలోఫైటా మొక్కలపై పరిశోధన జరిపిన శాస్త్రవేత్త ?

జ. ఎం.ఒ.పి. అయ్యంగార్